# బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్

సినడ్ సెక్రెటరియట్, సేయింట్ థామస్ కమ్యూనిటీ, కుట్టపుడ, తిరువళ్ళ, కేరళ, ఇండియా

## కాపరి పత్రిక

నవంబర్ – డిసెంబర్2023

తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మ నామములో ఆర్చ్ బిషప్‌ల కు మరియు బిషప్‌ల కు , వికార్ జనరల్‌ల కు, డయాసిస్ వికార్లలకు, ప్రొవిన్షియల్ వికార్లలకు, అసోసియేట్ వికార్ల లకు,స్త్రీల సహవాసపు నాయకులకు, మరియు కరుణ సహోదరిలందరికీ ఆశీర్వాదములు మరియు శుభములు కలుగును గాక ఆమెన్! ✠

క్రీస్తునందుప్రియమైనవారులారా,

నవంబరు ఆఖరుకు చేరుకుని డిసెంబరును స్వాగతించడానికి సిద్ధమవుతున్న తరుణంలో, ఈ రెండు నెలల ప్రాముఖ్యతను మనం గుర్తుచేసుకోవడం చాలా ముఖ్యం. నవంబర్ కొత్త లిటర్జికల్ సంవత్సర ప్రారంభాన్ని సూచిస్తుంది, అయితే డిసెంబర్ అనేది లిటర్జికల్ క్యాలెండర్‌లోని అత్యంత ముఖ్యమైన సంఘటనలలో ఒకటైన క్రీస్తు జనను (జననం) జ్ఞాపకం చేసుకునే సమయమైయున్నది.

మనము, దేవుని ప్రజలుగా, మన జీవితాలు మనం అనుసరించే సాధారణ క్యాలెండర్ కంటే చర్చి క్యాలెండర్ చుట్టూ తిరుగుతాయి. క్రీస్తులో మన జీవితాన్ని మెరుగుపరచుకోవడానికి ఈ కొత్త లిటర్జికల్ సంవత్సరంనకు మనం కట్టుబడి ఉండటం చాలా ముఖ్యము. మనలో కొందరు రోజువారి లేఖనాలను చదవడం, కుటుంబ సమేతంగా ప్రార్థించడం, అనుదినము పశ్చాత్తాప ప్రార్థనలు చెయటం , ప్రభువుకు దశమభాగాలు ఇవ్వడం, చర్చి క్యాలెండర్ మరియు దాని సంఘటనలను గమనించడం, ఇతరులయెడల శ్రద్దవహించడం వంటి క్రమశిక్షణను పెంపొందించుకొనె వంటి జాబితా కొనసాగించవలెను.

ఈ ఆధ్యాత్మిక విషయాలకు నమ్మకంగా కట్టుబడి ఉండాలని మరియు వాటిని మీ జీవితంలో భాగం చేసుకోవడంలో స్థిరంగా ఉండాలని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. వీటన్నింటికీ కీలకం, చర్చి క్యాలెండర్‌ను విశ్వసనీయంగా అనుసరించడం, ఇది మీకు చాలా సులభతరం చేస్తుంది. మీ ఆధ్యాత్మిక జీవితాన్ని ఆకృతి చేయడానికి చర్చి ఉద్దేశపూర్వకంగా రూపొందించిన అన్ని ఉపవాసాలు మరియు వేడుకలు ( విందులు) క్యాలెండర్‌లో ఉన్నాయి. చర్చి క్యాలెండర్ మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క భూసంబంధమైన జీవితంలోని ముఖ్యమైన సంఘటనలను స్మరించుకునే విధంగా నిర్వహించబడింది, ఇది ప్రకటన సీజన్‌తో ప్రారంభమవుతుంది, ఇందులో ప్రధానాంశం క్రిస్మస్ వేడుక.

క్రిస్మస్ నిరీక్షణ, సమాదానము మరియు సంతోసం యొక్క శక్తివంతమైన సందేశాన్ని కలిగి ఉంటుంది. ప్రేమ మరియు మోక్షానికి సంబంధించిన దేవుని అపారమైన కార్యమును ప్రతిబింబించడానికి ఇది మనకు సహాయపడుతుంది. క్రీస్తు జనన రాత్రి వేళ గొర్రెల కాపరులకు దేవదూత చేసిన ప్రకటన ఈ భావాన్ని సంపూర్ణంగా సంగ్రహిస్తుంది: "ప్రజలందరికీ గొప్ప ఆనందాన్ని కలిగించే శుభవార్త

నేను తెస్తున్నాను. రక్షకుడు–అవును, మెస్సీయ, ప్రభువు–ఈరోజు దావీదు నగరం బెత్లెహేమ్‌లో జన్మించాడు." (సెయింట్ లూకా 2:10-11). దేవదూత ప్రకటించినట్లుగా, ఈ వార్త మనతో సహా ప్రతి ఒక్కరికీ ఉద్దేశించబడింది మరియు ఇది మన హృదయాలను సమాదానము మరియు నిరీక్షణతో నింపుతుంది. దేవుడు మన మానవ చరిత్రలో ప్రవేశించి, ఇమ్మాన్యుయేల్ అయ్యాడు, దేవుడు మనతో ఉన్నాడు, "వాక్యం శరీరమై మన మధ్య నివసించింది" అని లేఖనాలు చెబుతున్నాయి. (సెయింట్ యోహాను 1:14) దేవదూతలు, జ్ఞానులు మరియు కాపరులు క్రీస్తు జన్మనిచ్చిన శుభవార్తను తమలో తాము ఉంచుకోలేదు, అయితే వారు తమకు ఎదురైన సత్యాన్ని మరియు తమ అనుభవాలను ఇతరులకు అందించారు. ఈ క్రిస్మస్ సీజన్‌లో, ఈ సంతోసం మరియు వేడుకలు పారిష్ హద్దులు, గృహాలు మరియు మన హృదయాలను దాటి మనలో భాగమైన సమాజములోనికి విస్తరించనివ్వండి.

క్రిస్మస్ రోజు వరకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సనాతన క్రైస్తవులు నేటివిటీ లేదా క్రిస్మస్ ఫాస్ట్‌ను పాటిస్తారు – దేవుని కుమారుడు శరమును దరించి మరియు మనలో ఒకరిగా మారడం యొక్క అద్భుతమైన అద్భుతాన్ని ప్రార్థనాపూర్వకంగా ధ్యానించడానికి ఇది మనకు సహాయపడుతుంది. ఈ ఉపవాస సమయంలో, క్రీస్తు మనవలె మారినవిదముగా, మనం కూడా ఆయనలా మారుటకు మన ప్రాణాత్మ దేహములను మనము సిద్ధం చేసుకుందాము. మన ప్రభువైన యేసుక్రీస్తు పట్ల మన నిబద్ధతను పునరుద్ధరించుకోవడానికి ఇది ఒక ఆహ్వానమై యున్నది – మన జీవితాల్లో సమతుల్యత, సమాదానము మరియు పవిత్రతను పునరుద్ధరించే సమయమైయున్నది.

చాలా తరచుగా, మనము ఉపవాసం అంటే కేవలం ఆహారం నుండి దూరంగా ఉండటం అని అనుకుంటాము. కానీ సెయింట్ జాన్ క్రిసోస్టమ్ మనకు ఉపదేశిస్తున్నాడు, ‘‘ఉపవాసం కేవలం ఆహారాన్ని మానుకోవడంలో మాత్రమే ఉంటుందని భావించేవారు తప్పుగా భావించబడతారు; నిజమైన ఉపవాసం ఎమనగ చెడుకు దూరముగా వుండుటనుండి మొదలుఅవుతుంది. కాబట్టి, ఆహారంను విడచి ఉపవాసం చేస్తున్నప్పుడు, పాపము, సనుగుడు, అసూయ, కోపం మరియు మనల్ని నియంత్రించడానికి మనలను చాలా తీవ్రముగా తరచుగా అనుమతించే వాటి నుండి ఉపవాసం ఉండేలా సవాలు చేయబడతామని మనం గుర్తుంచుకోవాలి.

చర్చిగా, చర్చి క్యాలెండర్ మరియు దానిలోని వివిధ అంశాలలో చురుకుగా పాల్గొనడం ద్వారా క్రీస్తు యొక్క ఒకే శరీరంగా జీవించడానికి ఈ అవకాశాలన్నింటినీ ఉపయోగించుకుందాం. ఈ కొత్త లిటర్జికల్ సంవత్సరము, చర్చి సరిహద్దులు దాటి, పారిష్‌లు పరిచర్యలో అభివృద్ధి చెందడానికి మరియు మన ప్రభువైన యేసుక్రీస్తులా మారి, పురికొల్పబడి సమస్త కార్యములు చెస్తూముందుకు సాగుదము!

సర్వశక్తిమంతుడైన దేవుని క్రుప మరియు సమాదానము మీకు సదాకాలము తోడుగా ఉండునుగాక!

క్రీస్తులో మీ తండ్రి

అథనాసియస్ యోహాన్ ప్రధమమెట్రోపాలిటన్

తేదీ : 20 నవంబర్ 2023

స్థలం : పరిశుద్ధ సినడ్